TO :

యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018 - 2020

RNI APTEL / 2006 / 17980 Website : christavanaadu.weebly.com

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి :13 Vol | సంచిక : 4 No | 2018 అక్టోబర్ 1-15 October | పేజీలు : 8 Pages | వెల : ₹ 5 Rs


CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM

Post Box No. : 2, Adarsh Nagar (Po), Visakha - 530 040

● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu ఎడిటర్ : వై.కనకరాజు

● Christavanaadu App @ Play Store Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513




ప్రపంచ చరిత్రలో ప్రభువైన యేసుక్రీస్తు జననం, జీవనం, మరణం, పునరుత్థానం సంచలనాలే. నేడు శకపురుషుడు ఆనాడు పసిబాలుడైన యేసుక్రీస్తే మనందరి పరలోకపు తండ్రియైన దేవుని ముద్దుబిడ్డ. ఆయన క్రైస్తవ, క్రైస్తవేతరులను తన క్రీస్తు శకం ద్వారా శాసిస్తున్న దేవుని జనితైక కుమారుడు లేక అద్వితీయ కుమారుడు. ఆనాడు క్రీస్తు పుట్టుక అప్పటి తరం వారికి ఆశ్చర్యం కలిగించినట్లు, పాలకుల్ని గలిబిలికి లోనుచేసినట్లు పరిశుద్ధ గ్రంథంనందు చూస్తాం. నేటికిని క్రైస్తవలోకంలో ఒక తెగవారు ఆయనను బాలయేసుగానే గుర్తించుట లోక విధితము.. అది కడు శోచనీయం. క్రైస్తవుల్లో అత్యధికులకు ఈ విషయం బాధాకరంగా కన్పిస్తుంది.. అన్పిస్తుంది. బాలయేసుగా గుర్తిస్తూ ప్రభువును కొల్చువారు పరిశుద్ధ గ్రంథంను సంపూర్ణంగా ధ్యానించవలసిన అవుసరత ఎంతైనా ఉంది. ఆయన దేవుని ముద్దుబిడ్డగా లోకంలో జన్మించింది పెద్దైన తర్వాత చిందించవలసిన పరిశుద్ధ రక్తం కొరకే. ఆ రక్తమే మానవుల పాపపరిహారం కొరకై చిందించబడిన పరిశుద్ధ రక్తమని తెలియని క్రైస్తవులుండరు. కాబట్టి ఆయన బాలయేసుగా చేయని కార్యం యూదుల ఆచార నియమం ప్రకారం తన యవ్వన కాలమందు అనగా 30 సంవత్సరముల నిండిన తర్వాత చేసారని, లోకానికి విముక్తి కలిగించారని లేఖనాలను బట్టి చెప్తుంటాం. యవ్వన ప్రాయంలో యేసు చేసిన కార్యాలే నేడు లోకాన ఘనంగా ప్రకటింపబడుతున్నాయి. 2లో




పదార్థానికి రాక, పోక ఉంటుంది. యధార్థానికి ఉండదు. భగవంతుడు యధార్థం

- స్వామి పరిపూర్ణానంద



వేశ్యను క్షమించాడు యేసు. వేషధారణను మాత్రం క్షమించడు.

- బ్రదర్ పి.జోషి, హైద్రాబాద్



'కల' నిద్రలో వచ్చేది.. 'కళ' నిద్రను లేపేది.

కోటా శ్రీనివాసరావు
'కృష్ణం వందే జగద్గురుం' చిత్రంలో



12 సంవత్సరాలుగా "సువార్త పరిమళాలు" వెదజల్లుతూ నేడు 13వ వసంతంలోకి అడుగిడుతున్న 'క్రైస్తవనాడు'కు

నా హార్థిక శుభాకాంక్షలు

- బళ్ళ జయప్రకాశ్
ఉప రవాణా కమీషనర్ (విశ్రాంత), విశాఖపట్నం.

**లోపల...**

సువార్తికురాలు వసంతకుమారి.. సాక్ష్యం 2లో
ఇక లేరు! వెళ్లి 'పోయారు'?! 3లో
ప్రవచన ప్రభురాకడ సభలు 4లో
శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. కుమార్‌బాబు సేవలు 4లో
పర్ణశాలల పండుగ 5లో
ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ 1డే స్త్రీల రిట్రీట్ చివరి పేజీలో

## రాజుగారింట.. రెండు వివాహాలు!


కుమార్తె వివాహంలో కృతజ్ఞతలు చెబుతున్న రెవ.డా.డి.ఎస్.ఎన్.రాజు

డా.డి.ఎస్.ఎన్.రాజు.. ఈ పేరు విశాఖజిల్లా క్రైస్తవ నాయకులకే కాదు ఇతర జిల్లాల్లోను అనేకులకు సుపరిచితమైన పేరు. వారి సేవలో వాక్య పరిచర్య - ప్రార్థనా పరిచర్య సమపాళ్లలో మిళితమై ఉంటాయి. అందుకోసం ఏడాది పొడుగునా కార్యక్రమాలు చేబడుతుంటారు. ఆ యా వివరాల్లో చాలామట్టు పాఠకులకు విదితమే! డా.డి.ఎస్.ఎన్.రాజు గారి ఏకైక కుమార్తె, కుమారునికి ఒకేనెల వారం తేడాలో వివాహాలు జరిగాయి. సెప్టెంబర్ 11 తేదీన కుమార్తె లిల్లీ వివాహం విశాఖలోనే సేవ చేస్తున్న సి.ఎల్.సి. వ్యవస్థాపకులు రెవ.డా.సుధీర్ కుమార్ మహంతి మూడవ కుమారుడు అభిషేక్ పాల్‌తో 11వ తేదీన స్టీల్‌ప్లాంట్ ఆవరణలోనున్న లూథరన్ చర్చ్ వేదికగా జరిగింది.

కుమారుడు లివింగ్‌స్టోన్ రాజు వివాహం అస్సాంకు చెందిన డి.ప్రసాద్ దంపతుల ఏకైక కుమార్తెతోను అదే వేధికగా 18వ, తేదీన జరిగింది. ఈ కార్యక్రమాల్లో విశాఖతో బాటు ఇతర జిల్లాల్లోగల ప్రముఖులుగా గుర్తించ బడిన సేవకులెందరో పాల్గొని వధూవరుల్ని ఆశీర్వదించారు. అందు ఎ.యం.జి. అధినేత డా.అరుణ్ కుమార్ మహంతి దంపతులు, చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ జాషువా గూటం దంపతులున్నారు. వివాహ పెద్దలుగా డా.సుకుమార్ పట్నాయక్ వ్యవహ రించారు. డా.ఎం.ఎ.పాల్, డా.సామ్ వేధాల వివాహ ప్రసంగాన్ని చేసారు.


వరుడు అభిషేక్ పాల్ కుటుంబంతో వధువు లిల్లీ



లివింగ్‌స్టోన్ రాజు, పల్లబి దంపతుల వివాహంలో ప్రసంగిస్తున్న బిషప్ ఎం.ఎ.పాల్

డా.డి.ఎస్.ఎన్.రాజు గారి కుటుంబంలో.. పిల్లల వివాహాలు కుదరడం.. జరగడం అందరికీ ఆశ్చర్యాన్నే కలిగించాయని నాడు పాల్గొన్న అత్యధికుల మాటల్లో వినిపించింది. అది డా.డి.ఎస్.ఎన్.రాజు కుటుంబానికి ప్రభువిచ్చిన ఆశీర్వాదం మరియు ఆయన చేస్తున్న సేవలకు ఫలితం అంటున్నారనేకులు. 'వివాహం అన్నింటా ఘనమైనది' అని పరిశుద్ధ గ్రంథంలో రాయబడింది. అందుకు తగ్గట్లే తక్కువ సమయంలో అనేక విషయాలు ఏకీభవించి జరిగిన ఈ రెండు వివాహాలు ఘనంగానే జరిగాయి. అట్టి ధన్యత డా.డి.ఎస్.ఎన్.రాజు గారి వంటి కుటుంబాలెన్నింటిలోనో కనబరుస్తూ తన్నుగూర్చి సాక్ష్యమిచ్చుకుంటున్న దేవునికి స్తోత్రాలు చెల్లించాలన్న చర్చలు ఆమోదయోగ్యం.. ఆశీర్వాద కారకం కాగలవంటున్నారు ఈ సంగతి విన్నవారు.. కన్నవారు.

'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు కుటుంబం యెడల రాజుగారు చూపుతున్న ప్రేమను, పరిచర్యకు వారందిస్తున్న ప్రార్థనాసహకారాలను బట్టి నూతన దంపతులను గురించి తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకుంటామన్నారు ఎడిటర్ దంపతులు. పాల్గొన్న సేవకులు వధూవరులకోసం తమ ప్రార్థనల్లో గుర్తు చేసుకుంటామన్నారు.


వధువు పల్లబి కుటుంబీకులతో వరుడు లివింగ్‌స్టోన్ రాజు

(మొదటి పేజీ తరువాయి)




అందును బట్టియైనా బాలయేసునే నేటికిని కొలుచువారు ఆలోచించాలి. యేసు పుట్టిన దగ్గరనుండి మరణాన్ని జయించి తిరిగి లేచి చేసిన కార్యాలవరకును క్రైస్తవులందరూ ఘనపరుస్తూ ప్రకటించవలసినదే. బాలుడైన యేసునే కొలుస్తామనిగాని, యవ్వనస్థుడైన యేసు చేసిన క్రీయల్నే తెలియజేస్తామని గాని, విభజించి బోధించువారెవరైనా లేఖనాల పట్ల అవగాహన లేనివారే. దేవుని ముద్దుబిడ్డగా యేసు లోకంలో జన్మించగానే జరిగిన కార్యాలను వివేచిస్తూ సాగుదాం...యేసు పుట్టుకకు ముందే దేవదూత మరియతో భయపడకుము దేవుని వలన నీవు కృప పొందితివి. **'ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అనుపేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును.'**

పై లేఖనం యేసు జననానికి ముందే తల్లియైన మరియకు దేవుడు తనదూత ద్వారా తెలియజేసినట్లు లూకా సువార్త 1 అధ్యాయం 30 నుండి 32 వ వచనాల వరకు చూస్తాం. అంతటి ఆధిక్యత కన్నెవయసునందే పొంది దేవుని సంకల్పాన్ని మానవుల పట్ల నెరవేర్చిన మరియ ఎంతటి ధన్యురాలోకదా. అట్టి ధన్యత ఈ లోకంలో ఆమెకు మాత్రమే దక్కినట్లు పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. ఇది చరిత్ర సత్యంగా గుర్తించబడుతోంది. యేసుక్రీస్తు లేని చరిత్రను వ్రాయుట ఎవ్వరి తరం ఆలోచించండి. అలా ఎవరైనా వ్రాయుటకు పూనుకొన్నా అది తలాతోకా లేని చరిత్రగానే లోకంలో గుర్తించబడుతుందని విజ్ఞులైన వారి అభిప్రాయం. ఆలోచిస్తే ఆ మాట సత్యదూరంకానేకాదు అన్పిస్తుంది. ఆనాడు మరియకు జన్మించిన ఆ ముద్దబిడ్డను గూర్చి దూత ఇంకనూ తెలియజేస్తూ...

**పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును. గనుక పుట్టబోవు శిశువు 'పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును'.** ★

నిజమేకదా! నాటినుండి నేటివరకే కాదు మరేనాటికైనా ఆయన దేవుని అద్వితీయ కుమారునిగానే లోకాన గుర్తించబడతారని క్రైస్తవులు తలంచుట తప్పుకాదు. మరియ బంధువురాలగు ఎలీసబెతు అను అమెకును గర్భము కలిగి ఉండగా ఒకనాడు మరియ ఆమెను దర్శించుటకు వెళ్ళెను.

**ఎలీసబెతు మరియ యొక్క వందన వచనము వినగానే ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను... ఇదిగో నీ శుభవచనము నా చెవినిపడగానే నా గర్భములోని శిశువు 'ఆనందముతో' గంతులు వేసెను.** ★

పై వచనాల్లో మనకొక ఆశ్చర్యకర సంగతి ఆలోచిస్తే అవగతమవుతుంది. అదేదనగా బిడ్డ కదలికలేవైనా తల్లి గుర్తించగలుగుట సహజమే. కాని ఆ బిడ్డ ఆనందంతో గెంతులు వేసిందా లేక విషాదంతో గెంతులు వేసిందా అని ఏ తల్లియు చెప్పలేదు. పరిశుద్ధ గ్రంథంలో నాడే ఆ విధంగా వ్రాయబడింది. అది ఇప్పటి మనతరం వారికి అమితాశ్చర్యం కలిగించాలి. గర్భస్థ శిశువుకు సుఖదు:ఖాల హావభావాలుంటాయని నేడున్న టెక్నాలజీ కనిపెట్టకపోతే మనకి ఇప్పటికిని ఈ విషయం తెలియకపోవును. కానీ పరిశుద్ధ గ్రంథమందు ఆనాడే గర్భస్థ శిశువు ఆనందంతో గెంతులు వేసిందని వ్రాయబడింది. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నాం. గర్భస్థ శిశువు సంగతి సర్వోన్నతుడైన దేవుడికి తెలుస్తుందని ఆస్తికులెవరైనా నమ్ముతారు. కాబట్టి దేవునికి తెలిసిన సంగతే తన కిష్టులైన ప్రవక్తలచే నాడలా వ్రాయించారు. అదే నేడు పరిశుద్ధ గ్రంథంలో మనం చదువుతున్నాము. అందును బట్టి పరిశుద్ధ గ్రంథం దేవుని ప్రేరణచే వ్రాయబడిన దైవ గ్రంథమని నమ్ముట ఆశీర్వాదకారణం కాగలదు. ఇటువంటి వెన్నో శాస్త్రీయ ఆధారాలను పరిశుద్ధ గ్రంథంతో సరిపోలుస్తూ ఎందరో పరిశుద్ధ గ్రంథ పండితులు లోకాన ప్రకటిస్తున్నారు.

అనాడు జరిగిన మరియొక సంఘటన....

**ఆ దినములలో సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని కైసరౌగుస్తు వలన ఆజ్ఞ ఆయెను..... జరిగిన మొదటి ప్రజాసంఖ్య.** ★

ఆనాటి జనాభా లెక్కలు ఎంతో సత్యమైనవని చరిత్రకారులు అభిప్రాయబడుతున్నారు. జనాభా లెక్కలన్నవి ఏనాటినుండో కలవని పరిశుద్ధ గ్రంథం చెప్తూ చరిత్రను ప్రకటిస్తుంది. దాన్నిబట్టైనా పరిశుద్ధ గ్రంథంను నమ్మాలిగా! ఇలా ఆలోచిస్తే అటువంటివెన్నో సంగతులు మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని 'ముద్దు బిడ్డ'గా లోకాన జన్మించునపుడు జరిగినట్లు కనబడ్తాయి. వాటినీ చూద్దాం... **(మిగతా వచ్చే పేపర్లో)**

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

# సువార్తికురాలు వసంతకుమారి ఇక లేరు!

## విశాఖలో ప్రారంభమై రాష్ట్రాలు దాటిన సేవలు!

**ఆగస్టు నెలలో ప్రభువునందు నిద్రించిన శ్రీమతి పారుపల్లి వసంతకుమారి గారి సేవలను గురించి ఆ యా ప్రాంతాల్లో సేవకుల, విశ్వాసుల నోట వినబడుతున్న సాక్ష్యాలే ఇవి!**



పాస్టర్ పి.జేమ్స్ డేవిడ్ సతీమణి పి.వసంతకుమారి గత ఆగస్టులో ప్రభువునందు నిద్రించారు. విశాఖలో జన్మించిన శ్రీమతి వసంతకుమారి సువార్తా సేవలో రాష్ట్రాలు దాటారు. 2004 సం॥ నుంచి విశాఖపట్నం తగరపువలసలో నివసించేవారు. మహారాష్ట్ర, కేరళ, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి అనేకమంది సేవకుల్ని తమ ప్రాంతాల్లో సభల్లో ప్రసంగించేందుకు తీసుకొచ్చేవారు. ఆ యా సభల నిర్వహణ ఆద్యంతం పాస్టర్ జేమ్స్ డేవిడ్ శ్రీమతి వసంతకుమారి దంపతులే చూసుకునేవారు.

1992 లో పాస్టర్ జేమ్స్ డేవిడ్‌తో వివాహమైన తర్వాత ఆయన్ను కూడా సేవలో ప్రోత్సహించి సభలు, కూడికలు నిర్వహించి అనేకుల్ని బలపర్చేవారన్న సాక్ష్యం ఆ యా ప్రాంతాల్లో ఆమె పొందారు. విశ్వాసుల ఇబ్బందుల్లో పాలుపంచుకునేవారు. వారి అక్కరలకు అనుదినం ప్రార్థించేవారు. కుటుంబాల్లో ఐక్యత కలిగేట్లు వారికి వాక్య పరిచర్య చేసి వారికోసం ప్రార్థించేవారు.

దహించు అగ్ని మినిస్ట్రీ థామస్, ఎస్.ఆర్.మనోహర్, అరుళ్ రాజ్ వంటి సేవకులు శ్రీమతి వసంతకుమారి సేవలను గురించి ప్రార్థించినవారిలో ఉన్నారు. సువార్త సేవలో.. భర్తతో కలసి సుమారు 60కి.మీ వరకు కాలినడకనే చేసిన రోజులూ ఆమె సేవా జీవితాన ఉన్నాయని తెలిసింది. యేసుక్రీస్తు లోకరక్షకుడని, చాటిస్తూ అనేకుల్ని ప్రభువు చెంతకు నడిపిన వారామె అన్న సాక్ష్యాలు ఆ యా ప్రాంతాల్లో వింటుంటాం.

ఉపవాస ప్రార్థనలు, సంపూర్ణ రాత్రి ప్రార్థనలు చేస్తూ జిల్లాలు దాటి పరిచర్య చేసారు. సేవలో ఎన్ని ఇబ్బందులెదురైనా, కష్టాలు దరిచేరినా ప్రభువు వైపు చూస్తూ సాగేవారు. అలాంటి సేవలందించిన శ్రీమతి పి.వసంతకుమారి మరణానికి ముందురోజు రాత్రి కూడా ఓ ప్రాంతంలో కూడికలో పాల్గొన్నారు. ఆ కూడికే ఆమె ఆఖరి కూడికైంది. ఆగస్టు 8వ, తేదీన మరణించిన ఆమె మరణం వరకూ సేవలోనే ఉండుట ఆమెకు ప్రభువిచ్చిన భాగ్యం అంటుంటారు వారిని, వారి సేవలను ఎరిగిన విశ్వాసులు.. కాపర్లు.

Download **CHRISTAVANAADU** App @ PlayStore

**'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● facebook: christavanaadu

● Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 ● Br Y L Raviraju : 9985656511

● Br Y Dhana Raju : 9866113513


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** CHRISTAVANAADU C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సత్యవాక్య పోరాటంలో...
13వ సంవత్సరం.

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# ఇంతేనా..?!



లోకంలో కోట్లాదిమంది పుట్టారు... గిట్టారు. అలా పుడుతూనే ఉంటారు. గిడుతూనే ఉంటారు. లోకాంతం వరకు ఇది జరుగుతూనే ఉంటుందన్నది అందరూ ఎరిగిందే. ఓ ప్రాంతం నుంచి రాష్ట్రం, రాష్ట్రంనుంచి దేశం, దేశం నుంచి ప్రపంచవ్యాప్తంగా పుట్టి గిట్టిన వారిలో ఠక్కున గుర్తొచ్చే పేర్లు కొన్ని మాత్రమే! గుర్తు చేసుకుంటూపోతే మరికొందరి పేర్లు జ్ఞాపకానికి వస్తాయి. వాటిలో లోకానికి మంచి చేసిన వారినే గౌరవిస్తాం. చెడుచేసిన వారిని గౌరవించం కానీ బుద్ధి కలిగి మసలుకొనేందుకు వారిని గుర్తుచేస్తుంటాం. వారిలా జీవించరాదన్న చర్చలూ జరుపుతుంటాం. ఆయా కాలాల్లో పుట్టిగిట్టిన అనేకులను గురించి అనేక విధాలుగా జ్ఞప్తికి తెస్తూ ... చర్చిస్తూ... వారిని ఎందరికో మాదిరిగా చూపుతూ జీవించి 'పోతున్న' వారే ఎక్కువన్నది కాదనలేని నిజం! ఇంతేనా...?! జీవితానికి అర్థం? అదే ఈ జీవితానికి పరమార్థమా? ఆలోచించాలి. లోకంలో జీవించి ఉన్నప్పుడే మనమేదైనా చేయగలం. చేసేసమయంలో వృధా చర్చలతో కాలయాపన చేస్తే ఎవరికేం లాభం? ఎవరిని గూర్చో చర్చించుకుంటూనే 'పోతే' ఏం లాభం? లోకంలో పుట్టిన ప్రతీవారూ తమ భవిష్యత్తులో ఓ చర్చకు లేక ఓ మాదిరికర జీవితానికి ప్రతీకగా నిలవాలన్నది గుర్తించాలి. ఆచరణలో ఇది పెద్ద విషయమేం కాదు. కష్టం అంతకంటే కాదు. అందుకు చేయాలనుకున్న పనిని వాయిదా వేయక... వివేచిస్తూ ఓ అడుగు ముందుకేస్తూ చేయడమే. మిగతా అడుగులకు మార్గాలవే తెరుచుకుంటాయి. ఇది ప్రసిద్ధి చెందిన వారి జీవితాల్లో జరిగిందే సుమా! ప్రయత్నిస్తే అందరిలోనూ జరగక తప్పదు. రాబోవు తరానికి మన జీవితాలే మార్గాలు చూపాలి. ఆ మార్గం సుళువైనదై... మేలైనదై ఉండాలన్నది గమనార్హం.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్


**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## మరణాంతరం..? ఇక లేరు! వెళ్లి 'పోయారు' ?!

మరణిస్తేనా... ఏముంది, ఎవరి ఆచారాలనుబట్టి వారు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఏడ్చేవారు కొందరు. బాధపడేవారు మరికొందరు. ఓదార్చేవారు ఇంకొందరు. లోలోపల తిట్టుకొనేవారూ ఉండొచ్చు. సమయం గడుస్తున్న కొలది మరణించినవారి శరీరం (శవం) మట్టికి దగ్గరవుతుంది. క్రమంగా మట్టిలో కలిసిపోతుంది. ఎటువంటి ఆచార కార్యక్రమాలు నిర్వహించినా మరణించినవారు చేరేది మట్టిలోకే. ఆపై వారి సన్నిహితుల్లో కొంతకాలం బాధ, వేదన. కాలం గడుస్తున్నకొలది జ్ఞాపకార్ధ కూడికలు, వర్ధంతులు ఇలా చాలానే ఉన్నాయి. మరణించినవారు ఈ భూమ్మీదలేకపోయినా వారి జ్ఞాపకాలు మాత్రం చాలామందిలో పదిలంగానే ఉంటాయి. సందర్భానుసారంగా గుర్తుకొస్తూనే ఉంటారు.

**ఇక్కడో చిన్న ప్రశ్న :** మరణించినవారు ఈ లోకంలో తమ జీవితాన్ని ముగించారని అర్ధమౌతుంది. ఆ సందర్భాన మాట్లాడే మాటల్లో చనిపోయినవారిని గూర్చి వెళ్లి 'పోయారు' అనుట మనం వింటుంటాం. సరే, మంచిదే! వారు ఇక్కడ మరణించారు. మరి ఎక్కడికి 'పోయారు?'

పై ప్రశ్నకు జవాబు ఒక్కొక్కరు ఒక్కోలా చెబుతుంటారు. అందు ఇది ఎక్కువగా ఉంటుంది.

ఏమో! తెలియదండి.. మరి, వెళ్లిపోయారు అంటున్నారుగదా ఎక్కడికి వెళ్లారు అనడిగితే ఏమో తెలియదండి అంటారేంటి అని అవకాశాన్నిబట్టి ప్రశ్నిస్తే... అందరూ సాధారణంగా అలానే అంటారు గదా. అందుకే మేమూ అనేసామంటారు. ఇంకా అవన్నీ మాబోటివారికి ఎలా తెలుస్తాయి. లోకంలో బ్రతుకు సంతోషంగా గడవడమే గగనమన్పిస్తుదని అంటారు. ఇకపై మా జీవితాలు ఎలా ఉంటాయో అర్ధంకాక మేము నిరంతరం ప్రయాసపడుతుంటే.. 'పోయిన' వారు ఎక్కడికి పోయారన్న విషయాన్ని గూర్చి ఆలోచించే తీరికెక్కడని అంటుంటారు. లోకంలో ఆస్తులు, అంతస్తులు, పేరు ప్రతిష్ఠలు పొంది చని 'పోయిన'వారిని గూర్చి మరెక్కువ చర్చలు జరుగుతుంటాయి. సంవత్సరానికోసారి చనిపోయిన వారిని గుర్తుచేసుకుంటూ జయంతి వర్ధంతులు జరుపుట చూస్తున్నాం. ఇది లోక రివాజు.

**ఆస్తికుల జవాబు :** చనిపోయినవారు చేసిన పనులను బట్టి స్వర్గానికో నరకానికో వెళ్తారు. వారి క్రియలే ఆ సంగతి తెలుస్తాయంటారు. ఎవరైనా వారి కుటుంబీకులకు ఏం చేసారో ముఖ్యం కాదు గాని వారు సమాజానికి ఎంత మేలు చేసారోనన్నదే ప్రాముఖ్యం. ఇది అత్యధికుల వాదన. చనిపోయిన వారు చేసిన పాపపుణ్యాలే నిర్ణయిస్తాయి వారు చేరేది స్వర్గమా లేక నరకమాయని.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రుల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

# హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్ వారి ప్రవచన ప్రభురాకడ సభలు

హెబ్రోను హౌస్ ఆఫ్ వర్షిప్ వ్యవస్థాపకులు రెవ.డా.జార్జిరాజు స్వచ్ఛంద పదవీ విరమణ చేసి పూర్తిగా ప్రభు సేవకు విచ్చేసిన సెప్టెంబర్ 19వ, తేదీని గుర్తుచేసుకుంటూ వారి అల్లుడు రెవ.డా.జాన్ సుధాకర్, కుమార్తె మెర్సీజాన్ దంపతులు ప్రతీయేటా విశాఖలో ప్రవచన ప్రభురాకడ సభలు జరుపుతుంటారన్నది పాఠకులకు విధితమే. కీ.శే.రెవ.డా.జార్జిరాజు 2010లో ప్రభువునందు నిద్రించిన సంగతీ పాఠకులకు విధితమే. ఈ యేట కూడా సెప్టెంబర్ 17వ, తేదీన జాషువా జూడ్ ప్రసంగంతోను, 18వ, తేదీన రెవ.పాల్ ఇమ్మానుయేల్ ప్రసంగంతోను స్థానిక పెంతెకోస్టు చర్చ్‌లో సభలు నిర్వహించారు. హెబ్రోను హౌస్ ఆఫ్ వర్షిప్ వ్యవస్థాపకులు రెవ.డా.జార్జిరాజు విడిచివెళ్లిన సేవను కొనసాగించడమేగాక అనేకరకాలుగా, అనేక జిల్లాల్లో విస్తరిస్తునే ఉన్నారు రెవ.డా.జాన్ సుధాకర్ దంపతులు. ఆ యా జిల్లాలనుంచి అనేకమంది విశ్వాసులొచ్చి పాల్గొన్న ఈ సభల్లో స్థానిక పాస్టర్లు, విశ్వాసులూ ఎందరో పాల్గొన్నారు. సేవను మరింత విస్తరించే విధంగా బిడ్డలకు తర్ఫీదునిచ్చి ప్రభుసేవలో ప్రోత్సహించిన రెవ.డా.జార్జిరాజు ఎంతో ధన్యులన్న సాక్ష్యం పొందారు. నేటి దినాల్లో అనేకచోట్ల పూర్వతరంవారు విడిచివెళ్లిన సేవలు ముందుకు సాగక కుంటుబడుట చూస్తున్నాం. ఇది చాలా బాధాకరం. తమ తదనంతరం సేవ ఆగక ముందుకు సాగేట్లే చూసుకోవలసిన బాధ్యత సేవకులైనవారందరికీ ఉంది. అలా చేయడం సాధ్యమేనని రెవ.డా.జార్జిరాజు తమ బిడ్డల ద్వారా మనకు సాక్ష్యమివ్వడమేగాక ఓ రకంగా హెచ్చరిస్తున్నారు కూడా అని ఈ సంగతులను విన్నవారు, కన్నవారు చర్చించుకొనుట విశాఖలోనే గాక ఇతర జిల్లాల్లోను అనేక ప్రాంతాల్లో వినగలుగుతున్నాం. రాబోవు రోజుల్లోనూ వారు చేస్తున్న సేవలు మరింత విస్తరించేట్లు ప్రార్థించాల్సిన అవసరం, అలాగే తరం తరువాతి తరం వారు సేవలో ముందుకు సాగేట్లు సేవకులందరికోసం ప్రార్థించాల్సిన అవసరం ఉందని పలువురు విశ్వాసులు, పెద్దలు కోరుతున్నారు. రెవ.డా.రాయ్ థియోఫిలస్ తమ చిన్నాయన అయిన రెవ.డా.జార్జిరాజు గురించి ఆయన చేసిన సేవలను గురించి చెబుతూ ఆయన్ని కొనియాడారు.. ప్రార్థించారు.


రెవ.పాల్ ఇమ్మానుయేల్


రెవ.జాన్ సుధాకర్


రెవ.రాయ్ థియోఫిలస్





# శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. కుమార్‌బాబు సేవలు

కీ.శే.శ్రీమతి మేరీ రాజరత్నం 88వ, జన్మదినోత్సవం సంధర్భంగా స్థానిక పెంతుకోస్తు చర్చ్‌లో శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు



కుమార్‌బాబు అనేక కార్యక్రమాలు జరిపారు. వాటిలో వృద్ధులకు, విధవరాండ్రలకు ప్రతినెలా చెక్కులు పంపిణీ చేయడమేగాక ప్రభువు వాక్యం వారికందేట్లు చూసుకుంటారు. ప్రభు సేవచేస్తున్న సేవకులకు సన్మానాలు చేస్తుంటారు.. సహకరిస్తుంటారు ఈ కార్యక్రమాలకు





తమ సొంత నిధులనే వెచ్చిస్తామని, తమ కుటుంబీకుల సహకారం కొంత ఉందనీ చెప్పారాయన. ట్రస్ట్ సేవలు మరింత విస్తరించేట్లు ప్రార్థించాలని కుమార్ బాబు కోరారు. స్థానిక సంఘ కాపరి రెవ. థామస్ కుమార్ ప్రార్థనా సహకారం అందించారు.



విజయనగరంలో

## బిషప్ ఎం.మోహనరావు ఆధ్వర్యంలో...
## విజయనగరం, విశాఖపట్నాల్లో
# పర్ణశాలల పండుగ

'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు ఆధ్వర్యంలో విజయనగరం 'ఎస్ఎంబి చర్చ్' లోను, విశాఖపట్నం 'సి.సి.క్యూ.సి.చర్చ్' లోను పర్ణశాలల పండుగను ఘనంగా నిర్వహించారు. బిషప్ ఎం.మోహనరావు దంపతులు పాల్గొన్న ఈ రెండు కార్యక్రమాల్లోను వందలాది విశ్వాసులు పాల్గొన్నారు. విజయనగరంలో డా.ఆర్.ఎస్.జాన్, కార్యక్రమాన్ని నిర్వహించిన రెవ.మధుమనోహర్, రెవ.జాన్ విక్టర్, రెవ.యం.ఎ.నాయుడు తదితరులు వేదికనలంకరించి కార్యక్రమాన్ని గురించి సంఘస్తులకు వినిపించారు.


విశాఖపట్నంలో రెవ.జి.ఐజియా (బిట్రగుంట) ముఖ్య ప్రసంగం చేయగా బిషప్ ఎం.మోహనరావు కార్యక్రమాన్ని గురించి వివరించారు. రెవ.డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్, రెవ.డా.జాన్ సుధాకర్ మెర్సీజాన్ దంపతులు ప్రత్యేక పాటలతోబాటు పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ సహోదరి ప్రత్యేక పాట పాడారు, తల్లి శ్రీమతి అమ్మాజి ప్రార్థించారు.


బిషప్ ఎం.మోహనరావు






మాట్లాడుతున్న రెవ.మధు మనోహర్


'సంఘమిత్ర'
డా.ఆర్.ఎస్.జాన్

విశాఖపట్నంలో




ఇశ్రాయేల్ నుంచి తెచ్చిన ప్రత్యేకమైన కొమ్ముతో బూర ఊదుతున్న బిషప్ ఎం.మోహనరావు, సహకరిస్తున్న రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్


రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్


రెవ.డా.ఐజయ్య


రెవ.సాలొమోన్ రాజు


శ్రీమతి అమ్మాజి




రెవ.జాన్ సుధాకర్, మెర్సీజాన్ దంపతులు


ప్రత్యేకపాట పాడిన కీ.శే.బిజెవి కుమార్తె



# రెవ.డి.అగస్టీన్ జెబకుమార్ ప్రసంగాలతో ఉజ్జీవ సభలు

<u>విశాఖపట్నం :</u> రెవ.డి.అగస్టీన్ జబకుమార్ ప్రసంగాలతో విశాఖ గురజాడ కళాక్షేత్రంలో మూడు రోజులపాటు ఉజ్జీవ సభలు జరిగాయి. ఈ సభల్లో విశాఖనుంచి పాల్గొని బలపరిచిన వారిలో బిషప్ డా.ఎం.ఎ.పాల్, రెవ.డా.సరోజినీ దేవదాస్ దంపతులతోబాటు మరికొందరున్నారు. బిషప్ డా.ఎం.ఎ.పాల్ ఈ సభలకు అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షులుగా రెవ.ఎం.ఆర్.జేమ్స్, కార్యదర్శిగా రెవ.డా.డి.జె.సమర్పణరాజు ఉన్నారు. పాస్టర్ ఎస్.పాల్ సెల్వరాజ్, సిస్టర్ రమ్య అభిలు సభల కన్వీనర్లుగా ఆధ్యంతం ఓ క్రమంలో జరిగేట్లు సహకరించారు. విశాఖ పరిసర ప్రాంత పాస్టర్లు, విశ్వాసులనేకులు పాల్గొన్నారు.


రెవ.డి.అగస్టీన్ జెబకుమార్



# బిషప్ ఎం.ఎ.పాల్ వాక్య పరిచర్యతో గాజువాక పాస్టర్స్ ఫెలోషిప్



బిషప్ ఎం.ఎ.పాల్ ▲



సన్మానించబడుతున్న బిషప్ ఎం.ఎ.పాల్

__గాజువాక, విశాఖపట్నం :__ గాజువాక పాస్టర్స్ ఫెలోషిప్‌కు సంబంధించిన సేవకులు ప్రతినెలా జరుపుకునే తమ ఫెలోషిప్‌లో ఈసారి వాక్య పరిచర్య చేయడానికి బిషప్ ఎం.ఎ.పాల్ ఆహ్వానించారు. ప్రముఖ క్రైస్తవనాయకులు గాజువాక ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ అద్దెపల్లి రవిబాబు ఆద్యంతం పర్యవేక్షించారు. స్థానిక కాపరి అశోక్‌బాబు చర్చ్ అందుకు వేదికైంది. ఏర్పాట్లనూ వారే చేసారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఎం.ఎ.పాల్ మాట్లాడుతూ యేసుక్రీస్తు శిష్యుల గొప్పతనాన్ని వాక్యానుసారంగా వివరించారు. శిష్యరికంలో ఉన్న గొప్పతనాన్ని గుర్తించి మనందరంకూడా యేసుక్రీస్తు శిష్యులుగా కడవరకు సేవ జరిగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ దరి సేవచేస్తున్న రెవ.డా.డేవిడ్ రాయి ముఖ్య అతిథిగా ఆహ్వానించబడ్డారు. ఫెలోషిప్‌కు తమ శుభాకాంక్షలను తెలిపారు. ప్రార్థనతో వారిని బలపరిచారు. తమ వంతు సహకారం అందిస్తామన్నారు.



పాస్టర్ అద్దెపల్లి రవిబాబు

పాల్గొన్న పాస్టర్లు ▼





పుట్టినరోజు వేడుకలో రెవ.డా.డేవిడ్ రాయి





ప్రసంగరత్న, దైవదాసులు
రైట్. రెవ. డా॥ పోల్సపల్లి శామ్‌కుమార్ గారు
దైవదీవెన ఆడియో, వాక్యాన్వేషణ, వీడియో వర్తమానికులు.

ప్రతి రోజు

| | | | |
|---|---|---|---|
| ఆదివారం | ఉ॥ | 7.00 గం॥లకు | ప్రార్థన TV లో (VSP) |
| ఆదివారం | రా॥ | 7.00 గం॥లకు | ప్రేమసాక్షి TV లో |
| సోమవారం | రా॥ | 7.30 గం॥లకు | గాస్పల్ TV లో |
| మంగళవారం | ఉ॥ | 7.00 గం॥లకు | హెవెన్ TV లో |
| బుధవారం | ఉ॥ | 9.00 గం॥లకు | శుభవార్త TV లో |
| గురువారం | మ॥ | 12.00 గం॥లకు | ఆరాధన TV లో |
| శుక్రవారం | ఉ॥ | 9.00 గం॥లకు | ప్రార్థన TV లో (VZD) |
| శనివారం | ఉ॥ | 9.00 గం॥లకు | బర్‌జోనా TV లో |

వీక్షించండి... దైవ జ్ఞానం పొందండి

SAM KUMAR INTERNATIONAL MISSION
✆ 9666444222 www.aptu.org.in


## ఎడిటర్ మనుమడు,
## బ్రదర్ వై.ఎల్.రవిరాజు దుర్గాహర్షిత దంపతుల కుమారుడైన
# మాస్టర్ క్రిస్ రాజ్ పాల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు
## - పాస్టర్లు, కుటుంబీకులు, తెలుగు రాష్ట్రాలు







'క్రైస్తవనాడు' పేపర్లో నే వ్రాస్తున్న 'దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం' శీర్షికను అభిమానిస్తూ, 'క్రైస్తవనాడు'ను ప్రోత్సహిస్తూ ప్రార్థిస్తున్న, మాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల్లోనున్న అందరికీ మా వందనాలు

*- బ్రదర్ వై.ఎల్.రవిరాజు*


*Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4*

**NGO CONSULTENCY**
Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Advt.

PRAISE THE LORD
Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com
Cell: 9494026841

2018 అక్టోబర్ 1-15

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



## 16. నిన్ను చెయ్యి విడువడు; నిన్ను నాశనము చేయడు

**- ద్వితీ.కాం.4:31**

**డా.జాయ్ చెరియన్**
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
రాం నగర్, (హైద్రాబాద్)



'మీ దేవుడైన యెహోవాను హత్తుకొనిన మీరందరు నేటి వరకు సజీవులై యున్నారు.' – ద్వితీ.కాం. 4:4

దేవుని హత్తుకోవడమంటే నీకు, నీ దేవునికి మధ్యలో ఏ అవిధేయత ఉండకూడదు. నీవు బ్రతుకు దినములన్నిటిలో దేవునినే హత్తుకొని బ్రతకాలి. కొంతకాలము దేవుని హత్తుకొని, కొంత కాలము ప్రార్థన చేసి, కొన్ని రోజులు వాక్యం చదివి అలసిపోకూడదు. విసుకు చెందకూడదు. ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి. నీవు దేవుని వెదికితే ఆయనను కనుగొంటావు. నీవు దేవుని విడిచిపెడితే ఆయన నీ చేయి వదిలివేస్తాడు. అందుకే దేవుని హత్తుకొని జీవించాలి. అప్పుడు ఆయన నీ చేయి విడువడు; నిన్ను నాశనము చేయడు. నీవు మొఱ్ఱపెట్టునప్పుడెల్ల నీకు సమీపముగా ఉంటాడు. నీవు కనుసైగ చేసినా ఆయనకు అర్థమవుతుంది. మాట నీ నోటికి రాకమునుపే నీకేమి కావాలో ఆయన అనుగ్రహిస్తాడు. హల్లెలూయ! రెండు మనసులు కలిసిన వారికి ఏదైనా తెలియజేయడానికి భాష అవసరము లేదని అంటారు. అంతకన్నా ఎక్కువగా మన హృదయ అంతరింద్రియములను ఎరిగిన ఇలాంటి దేవుడు ఎక్కడా లేడు.

'ఏలయనగా మనము ఆయనకు మొఱ్ఱ పెట్టునప్పుడెల్లా మన దేవుడైన యెహోవా మనకు సమీపముగానున్నట్టు మరి ఏ గొప్ప జనమునకు ఏ దేవుడు సమీపముగానున్నాడు? మరియు నేడు నేను మీకు అప్పగించుచున్న ఈ ధర్మశాస్త్రమంతటిలోనున్న కట్టడలును నీతివిధులునుగల గొప్ప జనమేది? అయితే నీవు జాగ్రత్తపడుము; నీవు కన్నులారా చూచినవాటిని మరువక యుండునట్లును, అవి నీ జీవితకాలమంతయు నీ హృదయములోనుండి తొలగిపోకుండునట్లును, నీ మనస్సును బహు జాగ్రత్తగా కాపాడుకొనుము. నీ కుమారులకును నీ కుమారుల కుమారులకును వాటిని నేర్పుము.' – ద్వితీ.కాం. 4:7–9

దేవుని హత్తుకొని బ్రదుకుతూ, దేవుని నామములతో స్తుతిస్తూ, ఆయన ఆజ్ఞలను అనుసరిస్తూ, ఆయన వాగ్దానములు ధ్యానిస్తూ దేవుడు సెలవిచ్చిన మాటలను శ్రద్ధగా విన్నప్పుడు ఆయన నీ చేయి విడువడు. నిన్ను నాశనము చేయడానికి ఎవరికీ వీలుకాదు. నీకు విరోధముగా రూపింపబడిన ఏ ఆయుధము వర్ధిల్లదు. బంధువులు నీ చేయి వదలేశారని బాధపడుతున్నావా? వారు నీ చెయ్యి పట్టుకున్నది ఏదో ఒకనాడు వదిలివేయడానికే గాని నీ దేవుడు ఎన్నడు నిన్ను విడువడు, ఎడబాయడు. నేను ఎంతో మంది భక్తుల చరిత్ర, వారి ప్రార్థనా జీవితమును గూర్చి ఎన్నో పుస్తకములు చదివాను. పరిశుద్ధ గ్రంథము చదివాను గాని దేవునియందు భయభక్తులుగలవారు, ప్రార్థన చేసేవారు నాశనమయినట్లు, దేవుడు వారి చేయి విడిచినట్లు ఎక్కడా చదవలేదు. ఆయన తన భక్తులను విడువడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ! దేవునికి మొఱ్ఱపెట్టువారికి, నిజముగా ఆయనకు మొఱ్ఱపెట్టువారికి దేవుడు సమీపముగా ఉంటాడు. సర్వశక్తుడు నిన్ను చేయి విడువడు. చేయిపట్టుకొని నడక నేర్పినవాడు, నిన్ను ఎత్తుకొనినవాడు అనే నామములు ధ్యానించాము. నీతి అనే బాహువుతో ఆయన ఆదుకుంటాడు. సాతాను నీ చెవిలో అబద్ధములు చెపుతుంటాడు. ప్రభువును నమ్ముకున్నావా? నీ బంధువులు నిన్ను వదిలివేసారా? నీవు ఒంటరిగా శ్రమపడుతుంటే నీ ప్రభువుకు కనికరము, జాలి లేదా? నీ ప్రభువును వదిలి నీ బంధువుల దగ్గరకు తిరిగి వెళ్లమంటాడు. మనుష్యుల ప్రేమ తాత్కాలికమైనది గాని దేవుని ప్రేమ శాశ్వతమైనది. శాశ్వతమైన ప్రేమతో ప్రేమిస్తే విడవక నీయెడల కృప చూపిస్తాడు. దేవుని వాక్యముతో సాతానును ఎదిరించాలి. నేను నమ్మిన నా ప్రభువు నన్నెన్నడు చేయి విడువడు నన్ను నాశనము చేయడు అని చెప్పాలి. మనము నిబంధన ప్రజలము. మన పితరులతో నిబంధన చేసిన దేవుడు నిత్యము ఆయన నిబంధనను జ్ఞాపకము చేసికుంటాడు.

'ఆయన నిత్యము తన నిబంధన జ్ఞాపకము చేసికొనును.' – కీర్తన 111:5

మనుష్యులు మాట తప్పుతారు. కాని దేవుడెన్నడు మాట తప్పడు. ఆయన నిన్ను చేయి విడువడు, నిన్ను నాశనము చేయడు.

'కాని నా కృపను అతనికి బొత్తిగా ఎడము చేయను అబద్ధికుడనై నా విశ్వాస్యతను విడువను. నా నిబంధనను నేను రద్దుపరచను నా పెదవులగుండ బయలువెళ్లిన మాటను మార్చను.' – కీర్తన 89:33,34

## 17. తల్లి ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను

**- యెషయా 66:13**

'మీరు చంకను ఎత్తికొనబడెదరు మోకాళ్లమీద ఆడింపబడెదరు. ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను.' – యెషయా 66:12,13

తల్లి ఆదరించినట్లు దేవుడు మనల్ని ఆదరిస్తాడు. ఎంత మంచి ఆదరణనిచ్చే వాగ్దానము. తల్లిలేని వారికందరికి శుభవాక్కు. ఈ లోకములో తల్లిప్రేమను మించిన ప్రేమ లేదంటారు. అలాంటి తల్లయినా నిన్ను మరచిపోతుందేమో గాని నీ దేవుడు నిన్ను మరచిపోడు.

'స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా? వారైనా మరచుదురు గాని నేను నిన్ను మరువను. చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను నీ ప్రాకారములు నిత్యము నా యెదుట నున్నవి.' – యెషయా 49:15,16

ఈ వాక్యము చదివినప్పుడు కన్నతల్లి తన బిడ్డలను ఏ విధముగా మరచిపోతుందనుకున్నాను గాని ప్రభువు కన్నులారా నాకు చూపించాడు. నేను ఆఫీస్‌కు వెళ్లే సమయములో ఎం.సి.హెచ్.చెత్తకుండీ దగ్గర జనమంతా గుంపుగూడి యున్నారు. ఏమయిందో అని నేను వెళ్లి చూసినప్పుడు అప్పుడే పుట్టిన పసికందును ఎవరో చెత్తకుండీలో పారవేశారు. ఆ బిడ్డ శరీరము మీద రక్తముకూడా ఆరలేదు. అక్రమ సంబంధముతో కన్నారేమో పరువు, ప్రతిష్ఠలు కాపాడుకోవడానికి ఆ బిడ్డను చెత్తకుండీలో పడవేశారు. ఎంత భయంకరము! హాస్పిటల్‌లో పనిచేసే నర్సులనడిగితే తెలుస్తుంది. ఎంతమంది తల్లులు కాన్పుతరువాత బిడ్డలను వదిలి వెళ్లిపోతారా. కొంతమంది ఆడపిల్ల పుడితే గొంతు నులిమి చంపివేస్తారట. కొందరు తల్లులు డబ్బుకొరకు కన్నబిడ్డలను అమ్ముకుంటారట. కొందరు తల్లులే కన్నబిడ్డలను వ్యభిచారగృహాలలో అమ్మివేస్తారట. ఎంత ఘోరము! ఎంత నిర్దాక్షిణ్యముగా ప్రవర్తిస్తున్నారు. వారు ఏ మాత్రము కనికరము, దయలేని తల్లులు.

అందుకే ప్రభువు తల్లయినా మరచిపోతుందేమో కాని నేను నిన్ను మరువను తల్లి ఆదరించినట్లు నేను మిమ్మును ఆదరిస్తాను అంటున్నాడు. మోకాళ్లమీద ఆడిస్తానంటున్నాడు. చంకనెత్తుకుంటానంటున్నాడు. బిడ్డ ఏడుస్తుంటే ఏ తల్లి మౌనముగా ఉంటుంది. ఎన్ని పనులున్నా వాటన్నిటిని ప్రక్కనపెట్టి మొదట బిడ్డను ఎత్తికొని లాలిస్తూ బుజ్జగిస్తూ ఆదరిస్తుంది. గుండెలకు హత్తుకుంటుంది. బిడ్డ తల్లి కొరకు ఎన్ని ప్రయాసములైనా పడుతుంది. బిడ్డలను పోషిస్తుంది, కాపాడుతుంది, సంరక్షిస్తుంది, కన్నీళ్లు తుడుస్తుంది. ఇలాంటి తల్లి అయినా కొన్నిసార్లు తన బిడ్డలను ఆదరించలేని స్థితిలో ఉంటుంది. ఆమె వృద్ధాప్యములో శక్తిహీనముగా అయినప్పుడు బిడ్డలను ఆదరించలేదు. మనతల్లి మనకు ఎప్పుడూ తోడుగా ఉండదు. ఒకరోజు మనలను విడిచి మరణమవుతుంది. కాని దేవుడు నిత్యము నీకు తోడుగా ఉంటాడు. తల్లివలే నిన్ను ఆదరిస్తాడు. మోకాళ్లమీద ఆడిస్తాడు. తల్లి కొంతకాలము వరకే మనలను ఎత్తికుంటుంది మోకాళ్లమీద ఆడిస్తుంది. మనము బరువు పెరుగుతున్న కొలది పెద్దవారమవుతుంటే శారీరకమైన తల్లి ఎత్తుకోలేదు. కాని మన ప్రభువు నీవెంత పెద్దవాడివైనా, ఎంత బరువున్నా నిన్ను చంకనెత్తుకుంటాడు, మోకాళ్ల మీద ఆడిస్తాడు. తల్లి కొంతకాలము వరకే మనలను ఎత్తికుంటుంది మోకాళ్లమీద ఆడిస్తుంది. మనము బరువు పెరుగుతున్న కొలది పెద్దవారమవుతుంటే శారీరకమైన తల్లి ఎత్తుకోలేదు. కాని మన ప్రభువు నీవెంత పెద్దవాడివైనా, ఎంత బరువున్నా నిన్ను చంకనెత్తుకుంటాడు, మోకాళ్లమీద ఆడిస్తాడు. తల్లివలే ఆదరిస్తాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ!

జీవితములో ప్రతి మనిషి ఆదరణ కోరుకుంటాడు. ఎవరైనా ఆదరిస్తే బాగుండునని ఆశిస్తాడు. కష్ట సమయములో దు:ఖదినములలో ప్రతి ఒక్కరికి ఆదరణ కావాలి. మన కుటుంబములో ఎవరయినా చనిపోతే, దేవుని బిడ్డలు వచ్చి ఆదరిస్తారు. మన కన్నీరు తుడుస్తారు. నా జీవితములో ఇది సంభవించింది. నా ప్రథమ కుమార్తె చనిపోయినప్పుడు నేను షాక్‌లోకి వెళ్లిపోయాను. ఏడుపు రావడము లేదు ఉలుకు పలుకు లేకుండా మౌనముగా రాయిలాగా కూలబడిపోయాను. ఎంతో గారాబముగా పెంచుకున్న నాలుగు సంవత్సరాల బిడ్డ కళ్లముందు లేదనే సంగతి తట్టుకోలేక పోయాను. కలలోకూడ ఊహించని ఆ సంఘటన నా జీవితమునే మార్చివేసింది. ఆ బిడ్డ ఆడుకున్న బోమ్మలు, స్కూల్‌కు పంపడానికి కొన్న స్కూల్ యూనిఫాం, స్కూల్ బ్యాగ్, పుస్తకాలు అన్నీ ఉన్నాయి గాని నా బిడ్డ లేదు. 12వ తారీఖున స్కూల్‌కు వెళ్ళాల్సిన బిడ్డ 10వ తారీఖున అకస్మాత్తుగా చనిపోయింది. నా గాయము మాన్పడము ఎవరికి సాధ్యము? ఎవరు నన్ను ఆదరించి ఓదార్చగలరు? నా బిడ్డ లేని జీవితము నాకు శూన్యముగా అనిపించసాగింది. చనిపోదామని ఆత్మహత్య తలంపులతో ఉన్నాను. ఎందుకంటే అప్పుడు నేను ఈ భక్తి మార్గములో లేను. లోకముయొక్క ఆకర్షణలో ఉన్నాను. నాలో వాక్యము సమృద్ధిగా లేదు. ఇక నాకు ఈ జీవితము వద్దు చనిపోతాను అనుకున్న సమయములో దేవుని సేవకులు నన్ను దర్శించారు. నా కన్నీరు తుడిచి ఆదరించారు. ఆదరణ కరవైన ఆ సమయంలో దేవుడు తల్లివలే నన్ను ఆదరించాడు. ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మ దేవుడు క్రమక్రమముగా నా గాయము మాన్పివేశాడు. దేవుని వాక్యము నాకు నేర్పించాడు. దాదాపు 7 సంవత్సరాలు ఉదయ కాలము 4గంటల నుండి 7 గంటల వరకు పరిశుద్ధ గ్రంథము చదివాను. ఈనాడు దేవుని సేవకురాలిగా మీ ముందున్నాను. దేవునికి స్తోత్రం!

నీవు దేవుని బిడ్డవయితే శ్రమలో, దు:ఖములో ఉన్నవారిని ఆదరించాలి. పరిశుద్ధాత్మ దేవుని పని ఆదరించడమే. ఆదరణకర్త అయిన పరిశుద్ధాత్ముడు నీలో ఉంటే నీ మాటలు, నీ క్రియలు ఆదరణకరముగా ఉండాలి. అందుకే దొంగ ప్రవచనములు చెప్పేవారిని నమ్మొద్దని సంఘములో ఖచ్చితముగా బోధిస్తాను. ప్రవచనములు ఎప్పుడూ ఆదరించేవిగా, క్షేమాభివృద్ధి కలిగించేవిగా ఉండాలి గాని నిన్ను నశింపజేసేవిగా ఉండకూడదు. దేవుడు జీవము, సమృద్ధియైన జీవమివ్వడానికే ఈ లోకానికి వచ్చాడు. నశించినదానిని వెదకి రక్షించడానికే ఈ భూమిమీదకు వచ్చాడు. 'ఆదరణకర్త' ఆయన నామము. ఆయన మన ప్రాణమును ఆదరిస్తాడు.

'ఆదరణ' దేవుని సన్నిధిలోనే దొరుకుతుంది. గుండె చెదరిన వేళలలో సమస్యలతో కృంగిపోయినప్పుడు, ప్రేమించినవారే మోసగించినప్పుడు కష్టపడి కని పెంచి పెద్ద చేసిన బిడ్డలే ఎదురు తిరిగినప్పుడు, నమ్ముకున్నవారు నిన్ను విడిచిపెట్టినప్పుడు నీకు ఆదరణ కావాలనిపిస్తుంది. అనుకొనని పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు, ఊహించని సంఘటనలు జరిగినప్పుడు కుప్పకూలిపోతాము. అటువంటి సమయంలో ఆదరణ ఎంతో అవసరము. ఆదరణ మీకెక్కడా దొరకదు. దేవుని సన్నిధిలోనే మీరు ఆదరింపబడతారు. ఒకని తల్లి వానిని ఆదరించినట్లు దేవుడు మిమ్మును ఆదరిస్తాడు.

ఒకసారి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుడు ప్రార్థనకు వచ్చాడు. యౌవనబిడ్డ. అన్య కుటుంబమునకు చెందినవాడు. ఆయన తనకు కలిగిన అనారోగ్యమును గూర్చి ఎవరికీ చెప్పుకోలేదు. ఆదరించేవారు లేరు. నేను ఆదరించి ప్రార్థన చేసి పరిశుద్ధ గ్రంథము ఇచ్చాను. ఆ బిడ్డ ప్రతివారము మందిరమునకు వస్తున్నాడు. దేవుని వాక్యము వింటున్నాడు. ప్రభువు నిన్ను స్వస్థపరుస్తాడని నమ్ముతున్నావా? అని అడిగితే నమ్ముతున్నాను అన్నాడు. భయంకరమైన భయంకరమైన ప్రమాదకరమైన లోకము. దేవుని బిడ్డలకున్న భద్రత ఎవ్వరికీ లేదు. నీవు ఏ పాపము చేయకున్నా, ఎయిడ్ వ్యాధి కలిగిన వ్యక్తికి ఇచ్చిన ఇంజక్షన్ నీకిస్తే నీకు కూడా వ్యాధి సోకుతుంది. ప్రార్థన చేసేవారికి ఏ కీడు తగులకుండ దేవుడు కాపాడుతాడు.

'సమస్తమైన ఆదరణకు ఓర్పునకు కర్తయగు దేవుడు, సమస్తమైన ఆదరణను అనుగ్రహించే దేవుడు' అనే వాక్యము ధ్యానిస్తున్న నీకు ఆదరణ కరవైందా? అప్పులలో కూరుకుపోయాను, నన్ను అర్థము చేసికొని సహాయము చేసేవారు లేరు, ఆదరించేవారు లేరు అని అనుకుంటున్నావా? దేవుడు నిన్ను ఆదరించి నీకు సహాయం చేస్తాడు. కొంత మంది తెలివిలేని స్త్రీలు భర్త కష్టార్జితము వృధాగా ఖర్చు చేస్తారు. అప్పుచేసి 20వేల చీర కొంటారట, అప్పుచేసి పండుగ ఆర్భాటముగా చేసికుంటారట. వివేకములేని సుందర స్త్రీ పందిముక్కున ఉన్న బంగారు కమ్మివంటిదని వాక్యములో ఉంది. మూఢురాలు తన చేతులతో తన యిల్లు ఊడబెరుకుతుంది. నీకు కలిగిన కొంచెములో ప్రార్థనా పూర్వకముగా తృప్తిగా జీవించడము నేర్చుకోవాలి. కొంతమంది స్త్రీలు కష్టపడి సంపాదిస్తే పురుషులు వ్యయపరుస్తారు. త్రాగుడు, పేకాటవంటి వ్యసనములకు బానిసలైనందున కుటుంబము అప్పులలో కూరుకుపోతుంది. చేసిన అప్పులు తీర్చలేక ముఖము చాటు చేసికుంటారు లేకుంటే ఆత్మహత్య చేసికుంటారు. ఇటువంటి క్రమము లేని జీవితములనుకూడ ఆయన క్రమపరచడానికి శక్తిమంతుడు. ఆయన సన్నిధిలో మొఱ్ఱపెట్టు, కన్నీటితో ఆయన పాదములు తడుపు, ప్రభువా, తెలిసీ తెలియక తప్పులు చేశాను. నన్ను క్షమించు. నా ఆర్థిక ఇబ్బందులు తొలగించుమని ప్రార్థన చేయాలి. దేవుడు నీ స్థితిగతులను మార్చి క్రొత్త జీవితము నీకిస్తాడు. సమతల భూమిలో నిన్ను నడుపుతాడు. ఆయన సమస్తమైన ఆదరణను అనుగ్రహించే దేవుడు.

నీ కుటుంబములో శాంతి, సమాధానము లేదా? నింద అవమానముతో కృంగిపోయావా? నమ్మినవారు చేయి విడిచారా? దిక్కులేక ఒంటరిదానిగా మిగిలిపోయావా? ఆదరించేవారులేరని తల్లడిల్లుతున్నావా? ఈ రోజు నీకు శుభవాగ్దానము. దేవుడు నిన్ను ఆదరిస్తాడు. ఆయన దగ్గరకు రా! ఒకని తల్లి వానిని ఆదరించినట్లు నేను మిమ్మును ఆదరిస్తానని ప్రభువు అంటున్నాడు. మిమ్మును చంకను ఎత్తికుంటాడు. మోకాళ్లమీద ఆడిస్తాడు. తల్లి వలే ప్రేమించి ఆదరిస్తాడు. యెరూషలేములోనే మీరు ఆదరింపబడెదరు అంటే దేవుని సన్నిధిలోనే మీరు ఆదరింపబడతారు. దేవునికి స్తోత్రం!

## ఎన్ని ఆటంకాలు ఎదురైనా.. ఎవరెన్నివిధాలా ప్రయత్నించినా.. ఆగక, ఘనంగా సాగిన

# 1డే స్త్రీల రిట్రీట్

<u>కంచరపాలెం, విశాఖపట్నం :</u> స్థానిక 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్'లో ఏడాది పొడుగునా అనేక కార్యక్రమాలు జరుపుతుంటారు రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు తదితరులు. అందులో భాగంగానే '1డే స్త్రీల రిట్రీట్' చేయ సంకల్పించారు. సంఘంలో గత కొన్నాళ్లుగా జరుగుతున్న వివాదాలనుబట్టి ఈ కార్యక్రమం జరగదేమోనన్న అనుమానం విశ్వాసుల్లో వ్యక్తమైంది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా.. ఎవరెన్ని విధాలా ప్రయత్నించినా.. ఆగక, ఘనంగా సాగేట్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ పెద్దలు. సంఘంలో కొందరు పెద్దల్ని విభేధిస్తూ అందుకు రకరకాలు కారణాలు చెప్పడం వల్ల వివాదాలు రేగాయి. తుదకు అవి కోర్టు మెట్లెక్కాయి. ప్రస్తుతం వివాదం కోర్టు పరిధిలో ఉంది. అయినా సరే ప్రత్యర్థి వర్గంవారు సంఘ విశ్వాసుల ఇండ్లకు వెళ్తూ సంఘాన్ని ఇంకా గలిబిలి చేయాలని ప్రయత్నిస్తున్నారని కొందరు విశ్వాసులు చర్చించుకొనుట బహిరంగ రహస్యం. ఈ సంగతులు వింటున్న విశాఖ క్రైస్తవ నాయకులు, సేవకులు, విశ్వాసులు సహితం సంఘ క్షేమాభివృద్ధి కొరకు, అందరూ కలిసి ఐక్యతగా ఉండేట్లు తమ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నారని తెలుస్తోంది. అందరిలో ఐక్యత వచ్చి సంఘ పరిచర్యల్ని మరింత విస్తృత పరచాలని పలువురు కోరుతున్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు












మెమెంటో అందిస్తున్న ప్రెసిడెంట్ రెవ.జి.హెరాల్డ్ విలియమ్స్


... ట్రెజరర్ సి.హెచ్.ఆనందరావు


... జాయింట్ సెక్రటరీ సి.హెచ్.పెరుమాళ్ల రాజు


...రెవ.డి.ప్రభుదాస్


ప్రార్థిస్తున్న రెవ.డా.శామ్ దేవిడ్


సంఘ కాపరి రెవ.బి.రవిప్రసాద్, ముఖ్య అతిథులు ఎన్.చంద్ర మౌళి, శ్రీమతి సి.హెచ్.విజయలక్ష్మి మరియు సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు**
**ఎంత మనోహరము. - కీర్తన 133:1**

**యెహోవా అతని చేయి పట్టుకొని యున్నాడు గనుక అతడు నేలను పడినను లేవలేక యుండడు (కీర్తనలు 37:24)**

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.